# నవభూమి

www.navabhoomi.in

5 విజయవాడ గురువారం 19.జూన్.2025


## కేబినెట్‌లోకి నాగబాబు, ముహూర్తం ఫిక్స్ - జనసేన మంత్రుల మార్పు..!?



**అమరావతి-నవభూమి ప్రతినిధి:** మెగా బ్రదర్ నాగబాబు ఏపీ కేబినెట్ లో చేరేందుకు రంగం సిద్ధమైంది. గతంలో ఇచ్చిన హామీ మేరకు నాగబాబు ఏపీ మంత్రి కావటం ఖాయమైంది. ఎమ్మెల్సీ గా ఎన్నికైన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వాలని గతంలోనే నిర్ణయించారు. ఇదే సమయంలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా చర్చ జరిగింది. అయితే, సామాజిక - పార్టీ సమీకరణాలు దెబ్బ తినకుండా నాగబాబును మంత్రివర్గం లోకి తీసుకునే కొన్ని కీలక నిర్ణయాలు తప్పవని తెలుస్తోంది. అందులో భాగంగా కొత్త ఫార్ములా అమలు దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కీలక పరిణామాలు నాగబాబు 2024 ఎన్నికల సమయంలో అనకాపల్లి ఎంపీగా.. ఆ తరువాత రాజ్యసభకు పంపేలా తొలుత పవన్ భావించారు. అయితే, పొత్తుల లెక్కల్లో భాగంగా ఎంపీ సీటు.. రాజ్యసభ స్థానం రెండు నాగబాబుకు దక్కలేదు. దీంతో, ఏపీ మంత్రివర్గంలో నాగబాబుకు అవకాశం ఇవ్వనున్నట్లుగా నేరు గా చంద్రబాబు ప్రకటించారు. ఆ తరువాత నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. అయితే, నాగబాబును మంత్రి చేయటం ద్వారా పవన్ తన కుటుంబ సభ్యులకే ప్రాధాన్యత ఇచ్చారని.. ఒకే వర్గానికి జనసేన నుంచి మూడు మంత్రి పదవులు ఇచ్చినట్లు అవుతుందనే చర్చ తెర మీదకు వచ్చింది. దీనిని పవన్ తొలుత సమర్థించుకున్నా.. ఆ తరువాత పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. రాజకీయంగా విమర్శకుల అవకాశం ఇవ్వకూడదని భావిస్తున్నారు. ముహూర్తం ఫిక్స్ నాగబాబును మంత్రిని చేసేందుకు దాదాపు ముహూర్తం ఖరారైంది. ఆషాడ మాసం తరువాత మంత్రివర్గంలోకి నాగబాబు ఎంట్రీ ఉండేలా నిర్ణయించారు. జూలై చివరి వారంలోనే స్వల్ప ప్రక్షాళనతో నాగబాబుకు మంత్రి పదవి దక్కేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. అందులో భాగంగా జనసేన నుంచి ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నారు.

## వైసీపీ అధినేత జగన్ ను కలిసిన దెందులూరు జడ్పీటిసి లీలా నవకాంతంకుటుంబం



**దెందులూరు జూన్ 18 నవభూమి :**టిడిపి కూటమి చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరంతరం ప్రజల పక్షాన ప్రతిపక్షంగా పోరాటం చేస్తూ ప్రజలతోనే ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిట్టా గాంధీ కొడలుదెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం గంగరాజు దంపతులు కుటుంబ సమేతంగా మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దెందులూరు నియోజకవర్గం లో పార్టీస్థితిగతులను వివరించారు. ధైర్యంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు నిట్టా గంగరాజు, పలువురు నాయకులు ఉన్నారు.

## కొల్లేరుపై ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వినతిపత్రం అందించిన జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులు



**దెందులూరు జూన్ 18 నవభూమి:** ఏలూరు జిల్లాకు విచ్చేసిన కేంద్ర సాధికారత కమిటీ వారిని జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల తరపున జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఘంట పద్మశ్రీ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి, కొల్లేరు సరస్సు పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలను వెలికితీస్తూ, వారి తరపున రూపొందించిన వినతిపత్రాన్ని కేంద్ర సాధికారత కమిటీకి ఆమె అందజేశారు. కొల్లేరు పరిసర ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలు, జీవనోపాధి అవకాశాలపై ఆమె ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ సహకారం కోసం విజ్ఞప్తి చేశారు. కొల్లేరు ప్రజల అభివృద్ధి సంక్షేమానికి వారి సమస్యలను గౌరవ కోర్టు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొల్లేరు ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని మిగతా పత్రం అందజేశారు

## మలక చర్లలో రీ సర్వేపై గ్రామసభ




**దెందులూరు జూన్ 18 నవభూమి :**నూతన టిడిపి కోటప్ప ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు రీ సర్వే నిర్వహిస్తుందని అభ్యంతరాలు ఉంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అన్నారు శ్రీయుత తహశీల్దార్, దెందులూరు వారి అధ్యక్షతన రి-సర్వే పూర్తైన మలకచర్ల గ్రామములో గ్రామ రైతులకు రి-సర్వే %ఖూ=%(డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్) ను ప్రచురణ చేసి, %బ్యా% నెంబరు వారిగా, రైతుల వారిగా, విస్తీర్ణము వారిగా గ్రామ రైతులకు చదివి వినిపించి, ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలియజేయవలసినదిగా కోరియున్నారు. సదరు సమావేశములో రి-సర్వే డిప్యూటీ తహశీల్దార్ వారు, గ్రామ రెవెన్యూ అధికారి వారు మరియు గ్రామ ప్రజలు పాల్గొనియున్నారు.

## వ్యాను ఢీకొని మోటార్ సైకిల్ లిస్టు మృతి



**దెందులూరు జూన్ 18 నవ భూమి :**వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో మోటార్సైకిలిస్టు మృతి చెందాడు. ఈ సంఘటన సంబంధించి పెదవేగి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చెక్కపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకొళ్లు నాగేశు(40). మోటర్ సైకిల్ వేసుకుని పనిమీద ఏలూరు వెళ్తుండగా ఏలూరు నుంచి వస్తున్న వ్యాన్ జానంపేట గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో మోటారసైకిల్ నడుపుతున్న శ్రీకాకొళ్లు నాగేశు అక్కడికక్కడే పడి మృతి చెందాడు. దీంతో వ్యాన్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు

## మానవీయ కోణంలో కొల్లేరు సమస్యకు పరిష్కారం చూపండి

- కేంద్ర కమిటీకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి
- సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..లి



**దెందులూరు జూన్ 18:నవ భూమి** :దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు మానవీయ కోణంలో శాశ్వత పరిష్కారం చూపించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం వినతులు స్వీకరించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించారు. కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన నివేదికలో కోరారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.

## రేషన్ డీలర్లు సక్రమంగా సర్కిల్ పంపిణీ చేసి
# మంచి పేరు తెచ్చుకోవాలి

### దెందులూరు తాసిల్దార్ సుమతి



**దెందులూరు జూన్ 18 నవభూమి** :దెందులూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రేషన్ డీలర్లు లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ అందజేసి మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు తాసిల్దార్ బి సుమతి అన్నారు దెందులూరు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సివిల్ సప్లై అధికారి

వారి అధ్యక్షతన రేషన్ డీలర్ లకు రేషన్ సరుకులు సరఫరాపై సమావేశము నిర్వహించడమైనది. 65 సం.ల మరియు వికలాంగులకు ప్రతినెల 5 తారిఖులోపు లబ్దిదారులు ఇంటికి వెళ్ళి సరుకుల పంపిణి చేయవలెనని మరియు రేషన్ షాపుల వద్ద పరిసరాలు పరిశుభ్రముగా ఉంచవలేననియు, ధరల పట్టిక, షాపు పనిచేయు వేళలు, అధికారుల ఫోన్ నెంబరులు షాపు వద్ద ప్రదర్శించవలెనని మరియు స్టాక్ బోర్డు కూడా ప్రదర్శించవలెనని రేషన్ డీలర్లకుఆదేశించియున్నారు. సదరు సమావేశములో కృష్ణస్వామి, డిప్యూటీ తహశీల్దార్ వారు, మండల రేషన్ డీలర్లు . తలారి రామకృష్ణ, బాలిన నాగు, కొత్తపల్లి రాము, బాలిన ప్రసాదు మరియు పలువురు డీలర్లు ఉన్నారు

# రైతుల సంక్షేమమే లక్ష్యం



**అనంతపురం, జూన్ 18 : నవ భూమి బ్యూరో**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, రాయితీతో అందజేసిన వ్యవసాయ యంత్ర పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ కింద వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీతో పంపిణీ చేసే కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అనంతపురం జిల్లా రైతులపై ఉన్న అభిమానంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, దాదాపు 3 వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో రైతులకు సంబంధించిన పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్, సౌకర్యాలను అందించలేదన్నారు. రైతులు సంతోషంగా ఉండాలనే ఆలోచనతో, వారి సంక్షేమమే లక్ష్యంగా రాయితీతో 1,070 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పనిముట్లను అందిస్తున్నామన్నారు. తొలకరి జల్లులు పడగానే రైతన్నల బ్యాంక్ అకౌంట్లలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద 20 వేల రూపాయలను వేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, దానిని ఈ నెలాఖరులోగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 18 గంటల పాటు పనిచేస్తూ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలని, భారతదేశంలో మొదటి స్థానంలో నిలపాలని పని చేస్తున్నారన్నారు. కరువుకాటకాలతో ఉన్న అనంతపురం జిల్లాని సస్యశ్యామలం చేసుకోవాలని, రైతులంతా ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రైతులను గుర్తించి సమిష్టిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని వారి కష్టసుఖాలు పంచుకోవాలని, సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తే సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. రాయితీతో అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ కింద రాయితీతో అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై వివిధ వ్యవసాయ పనుల కోసం పనిముట్లను సరఫరా చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో 1,070 మంది రైతులకు 50 శాతం రాయితీతో రూ. 2.29 కోట్ల రాయితీ నిధులు వినియోగించడం జరిగిందన్నారు. రైతుల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రూ. 2.29 కోట్ల మెగా చెక్కును రైతులకు ఎంపీ, జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్, ఆగ్రోస్ డిఎం ఓబుళపతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ రిజల్ట్ ప్రకటించే నాటికి షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామక చట్టం ప్రకటించాలి

### ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నందుకు రిలే నిరాహార దీక్షల విరమణ: ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ





**చింతూరు నవభూమి :** షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం సాధనలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కమిటీ బాద్యులు ప్రభుత్వంతో మే 21, 22వ తారీకులలో మొదటి దశ సీఎంఓ కార్యాలయంతో జరిగిన చర్చల కొనసాగింపులో రెండవసారి మంగళవారం ది. జూన్ 17 న షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం పూర్తి డ్రాఫ్ట్ ని అమరావతిలో సిఎంఓ కార్యాలయంలో అందిచడం జరిగింది. షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం విషయంలో ప్రభుత్వం సానుకూల స్పందిస్తున్నందున తాత్కాలికంగా రిలే నిరాహార ధీక్షలు విరామిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ప్రకటించింది. జల్లి నరేష్ ఆధ్వర్యంలో చింతూరులో జరుగుతున్న రిలే దీక్షలకు కూటమి ప్రభుత్వం తరుపున బీజేపీ ఎ ఎస్ ఆర్ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య దీక్ష శిబిరానికి విచ్చేసి కార్యకర్తలకు నిమ్మరసం తాగించి దీక్షలను విరమింపజేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో బీజేపీ భాగస్వామిగా ఉన్నందున ఈ డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెరవేరేలా కృషిచేసే బాధ్యత ఆదివాసి బిడ్డగా నాపై ఉందని త్వరలోనే లోకేష్ ని కలిసి ఈ విషయంలో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ సెంట్రల్ కమిటీ సభ్యులు మడివి నెహ్రూ మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపుతో తలపెట్టిన గత 34 రోజులుగా కొనసాగుతున్న చింతూరు డివిజన్ రిలే నిరాహార దీక్షలను రాష్ట్ర కమిటీ ఆదేశాలతో బుధవారం మధ్యాహ్నం నుండి చింతూరు ఐ టి డి ఏ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను 35 వ రోజు విరమించడం జరిగింది. ఈ విరామం రిలే నిరాహార దీక్షల కే కానీ, షెడ్యూల్ ఏరియా ఉద్యోగ నియామకాల చట్టం సాధన ఉద్యమానికి కాదని తెలియశారు. ఉద్యమ పందా మార్చుకొని చట్టం సాధించుకునేంతవరకు, మెగా డీఎస్సీ లోని ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతో భర్తీ అయ్యేంతవరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తూ మలిదశ ఉద్యమానికి సిద్ధం అని స్పష్టం చేశారు. ఈ నిర్వాహక బాద్యులకు, గ్రామాలనుండి తరలివొచ్చి మరీ దీక్షలో ప్రత్యక్షంగా పాల్గొన్న యువతకి నిరుద్యోగులకి ఆదివాసి ప్రజానీకానికి గ్రామ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సంపూర్ణ మద్దతునిస్తూ అండదండగా నిలిచిన ఆదివాసి ప్రజాసంఘాలకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు, యువజన, నిరుద్యోగ, మహిళా సంఘాలకు, మద్దతునిచ్చిన ప్రజా, పౌర సంఘాలకు రాజకీయ పక్షాలకు, సహాయ సహకారాలు అందించిన మీడియా మిత్రులకు అధికారులకు శాంతిభద్రతలను పర్యవేక్షించిన పోలీసులకు ఆదివాసి జెఏసి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మలిదశ ఉద్యమానికి ఇదే అంకిత భావంతో సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎజెఎసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, ఎటపాకా మండల చైర్మన్ కుంజా శ్రీను, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రచార కార్యదర్శి పోడియం లక్ష్మణ్, చట్టి పెస కార్యదర్శి పోడియం రామకృష్ణ, నాయకుడు సేవా సంఘం నుండి సిక్కాల బాలు, కారం సంకురక్క, కారం సాయి,మడివి రాజు, మడివి సాయి, కారం చందు, మడివి మహేంద్ర, తుర్రం నీల్ రాజు చట్టి యూత్, నాయకపోడు సేవాసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కూటమి ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతుంది

### ఇప్పటికే తల్లికి వందనం తో పాటు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నాం



దెందులూరు జూన్ 18 నవ భూమి :తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని ఇప్పటికే చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం పథకం కింద అందరికీ అందిస్తున్నామని గొల్లగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలకూరి సుబ్బారావు అలియాస్ సుబ్రహ్మణ్యం, చిలుకూరి ప్రసాద్, గొరిముచ్చి సతీష్ అన్నారు. బుధవారం ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం బీసీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి గోపాలపురం శాసనసభ్యులు వెంకటరాజు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ కూటమి విజయవంతం అన్ని ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందటమే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు.

## జిల్లాలో 393 లక్షల రాయితీతో రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసిన కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం జూన్ 18బీ( నవ భూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ కింద రూ 393 లక్షల రాయితీ తో521. వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు బుధ వారం స్థానిక కలెక్టరేట్ నందు రైతులకు2024- 25 వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు ను రోటోవేటర్లు 19, పవర్ టెల్లర్లు 370, ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు 54, బ్యాటరీ స్పేయర్లు 50 పవర్ స్ప్రేర్లు 26 పవర్ రీడర్లు ఒకటి బ్రాస్ కట్టర్ ఒకటి పెరసి 521 పరిక రాలను రూ 393 లక్షల రాయితీతోజిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం పంపిణీ చేసిన పరికరాల పనితీ రును హార్వెస్టర్స్ ద్వారా వరి కోత నిర్వ హణకు మాన్యు వల్గా వరి కోత నిర్వహణకు అయ్యే వ్యత్యాసా లను వరిగడ్డి సేకరణ అంశా లపై నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. యాం త్రికరణ ద్వారా ఖర్చు రూ. 6 వేలు మాత్రమే అవుతుందని మాన్యు వల్గా అయితే 16,000 వరకు ఖర్చు అవుతుం దని జిల్లా కలెక్టర్ వారికి వారు వివరించారు. ప%శీ% టకా లువలో చెత్తాచెదారాలు వేయకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువలో వేయకుండా చర్యలు తీసుకోవాలని రైతులు జిల్లా కలెక్టర్ వారిని కోరగా చెత్తాచె దారాలు విచ్చలవిడిగా వేయకుండా గ్రామపం చాయతీలు వారీగా చర్యలు గైకొనాలని చిన్న స న్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై పనిముట్లు సరఫరా చేయడం జరిగిందన్నారు కర్షక పోర్టల్ ద్వారా లబ్ధిదారుల సాంకేతిక ప్రభుత్వ డేటా ను వినియోగించి పారద ర్శకంగా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, సిబ్బంది రైతులు పాల్గొ న్నారు.

## నూతన తహసిల్దార్‌ను సన్మానించిన జనసేన నాయకులు



**ఆత్మకూరు నవభూమి జూన్ 17:** ఏఎస్ పేట మండల నూతన తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన కే. అనిల్ కుమార్ ని ఏ.ఎస్.పేట మండలంలోని జనసేన నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన మండల కన్వీనర్ ఎస్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలను తహసీల్దార్ అనిల్ కుమార్ కు వివరించారు. పలు సమస్యలపై చర్చించారు. ఏఎస్ పేట మండలంలో పలు గ్రామాలలో అనేక భూ సమస్యలు ఉన్నాయని రైతులు నష్టపోకుండా సకాలంలో వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా,మండల జనసేన నాయకులు , కావలి ఎడవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పు గండ్ల శ్రీనివాసులు నాయుడు, ప్రవీణ్,ఖాజా నవాజ్ ,మొహమ్మద్ సిరాజ్,మొహమ్మద్ వలి జాన్,, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1కేసులో మధు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, నవభూమి జూన్ 17:** గ్రూప్-1 కేసులో నిందితుడు పమిడికాల్వ మధుసూదన్ రిమాండ్‌ను కోర్టు పొడిగించింది. జిల్లాజైల్లో ఉన్న ఆయన్ను విజయవాడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం హాజరుపరిచారు. వచ్చేనెల రెండోతేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ న్యాయాధికారి దేవిక ఉత్తర్వులిచ్చారు. కాగా, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో 11వనిందితుడుసీహెచ్ శ్రీనివాసరావు బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఏసీబీ కోర్టు న్యాయాధికారి పి.భాస్కరరావు ఈనెల 23వ తేదీకి రిజర్వ్ చేశారు.

నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
గురువారం
19,జూన్,2025



## టీటీడీ నిర్ణయానికి సాయిరెడ్డి ఫుల్ సపోర్ట్.. !

**అమరావతి-నవభూమి ప్రతినిధి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి ఆ తర్వాత ప్రభుత్వం మారగానే ఎంపీ పదవికీ, రాజకీయాలకూ గుడ్ బై చెప్పేసి వ్యవసాయం చేసుకుంటున్న విజయసాయిరెడ్డి.. రాజకీయంగా యాక్టివ్ గానే ఉంటున్నారు. రాజకీయాల నుంచి తప్పుకున్నాక వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఎక్స్ లో ట్వీట్లు పెట్టడం, బహిరంగ వ్యాఖ్యలు చేయడం దగ్గరి నుంచి విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వడం వరకూ చాలా చేశారు. ఇదే క్రమంలో ఇప్పుడు సాయిరెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మధ్యే రేణిగుంటలోని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం పేరును శ్రీ వెంకటేశ్వర అంతర్జాతీయ ఎయిర్ పోర్టుగా మార్చాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ఈ నిర్ణయంపై విజయసాయిరెడ్డి స్పందించారు. టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయానికి విజయసాయిరెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ పోస్టు కూడా పెట్టారు.' రేణిగుంట ఎయిర్ పోర్టు (తిరుపతి ఎయిర్ పోర్టు)కు శ్రీ వెంకటేశ్వర అంతర్జాతీయ ఎయిర్ పోర్టుగా పేరు మారుస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయానికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఈ నిర్ణయం శ్రీ వెంకటేశ్వరుడికి అంతర్జాతీయంగా ఉన్న ప్రాధాన్యతను, తిరుమల ఆధ్యాత్మిక వారసత్వానికి గౌరవం ఇచ్చేలా ఉందని సాయిరెడ్డి తెలిపారు. ఈ మేరకు పేరు మార్పుపై చర్యలు తీసుకోవాలని పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడిని ఆయన కోరారు.

## కొల్లేరు సమస్యలపై వినతులను స్వీకరించిన కేంద్ర సాధికారిత కమిటి



**దెందులూరు జూన్, 18::** కొల్లేరులోని కేంద్ర సాధికారిత కమిటీ కొల్లేరు ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన అనంతరం మంగళవారం రాత్రి ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరానికి చేరుకుంది. ఈ సందర్భంగా దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు మండలాలకు చెందిన పలువురు రైతులు, కొల్లేరు వాసులు, పర్యావరణ వేత్తలు తదితరులు అందజేసిన వినతి పత్రాలను కేంద్ర సాధికార కమిటీ గౌ. సభ్యులు చంద్రశేఖర్ గోయల్ స్వీకరించారు. అదే విధంగా దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ వారి కుమార్తే నవ్యశ్రీ కూడా కొల్లేరులోని సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కమిటీ మెంబరు కార్యదర్శులు డా.జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్రభట్ లతో పాటు అటవీశాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్ అజేయ్ కుమార్ నాయక్, మత్స్యశాఖ కమీషనరు రమాశంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, దెందులూరు ఎమ్మెల్యే చింతనని ప్రభాకర్ కుమార్తె చింతమనేని నవ్యమ్మ, కైకలూరు శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాస్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి తదితరులు.

## డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన



కోసిగి జూన్18 (నవభూమి): రోడ్డు మధ్యలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ వేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దొడ్డి గ్రామ ప్రజలు నీటిలో నిలబడి బుధవారం నిరసన తెలిపారు.
కోసిగి మండలం దొడ్డి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల దగ్గర రోడ్డు మధ్యలో గుంతలు ఉండడంతో వర్షపు నీరు చేరి స్కూల్ కు వెళ్లే విద్యార్థులకు మరియు ఆ గ్రామ ప్రజలు బురద నీరులోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని దీనివల్ల విద్యార్థులు ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దొడ్డి గ్రామంలో స్కూల్ దగ్గర రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి నీరు నిలువ చేరకుండా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు తాయన్న హనుమంతు నరసయ్య చిటికెల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘ నేత పిన్నిబోయిన నాగరాజుకు పితృవియోగం - తాండ్ర సాంబశివరావు



బాపట్ల - నవభూమి : ఉపాధ్యాయ సంఘ నేత పిన్నిబోయిన నాగరాజుకు పితృవియోగం బాధాకరం. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల పట్టణం భావపురి కాలనీకి చెందిన బాపట్ల జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పిన్నిబోయిన నాగరాజు తండ్రి స్వర్గీయ పిన్నిబోయిన సుబ్బారావు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఉపాధ్యాయ సంఘం నేత పిన్నిబోయిన నాగరాజు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో వారి వెంట ప్రముఖ రాజకీయ నాయకులు , ప్రఖ్యాత ఆడిటర్ చాపలా సుబ్రహ్మణ్యం, మిరియాల సుబ్బారావు , మురళి, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, గౌరవ సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు సాంబశివరావు, గవిని కోటేశ్వర రావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనలో రచ్చ రచ్చ

**సత్తెనపల్లి(నరసరావుపేట) -నవభూమి ప్రతినిధి::** పరామర్శ పేరుతో బలప్రదర్శన చేశారు. అనుమతులు లేకపోయినా భారీగా జనసమీకరణ చేసి రచ్చ రచ్చ చేశారు. బారికేడ్లను తోసివేసి, అడ్డుకోబోయిన పోలీసులను నెట్టివేశారు. పోలీసుల నిబంధనలు ఉల్లంఘించి వారిపైనే దౌర్జన్యానికి దిగారు. ఇలా ఆద్యంతం రెచ్చగొట్టేలా బుధవారం వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటన సాగింది. ఆయన పర్యటనకు వెళ్లిన రెంటపాళ్ల గ్రామంలో రోడ్లు ఇరుకుగా ఉంటాయి. వేలాది మంది వెళితే ప్రమాదకరమని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ముందుగానే హెచ్చరించారు. జగన్ సహా వంద మందిని మాత్రమే రెంటపాళ్లకు అనుమతిస్తామన్నారు. ఇందుకు విరుద్ధంగా వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు బలప్రదర్శనకు దిగారు. పెద్దఎత్తున జనసమీకరణ చేశారు. పోలీసు ఆంక్షలను ఉల్లంఘించారు. 12 గంటలకు రెంటపాళ్ల రావాల్సిన జగన్ జనసమీకరణతో బల ప్రదర్శనగా సాయంత్రం 4.45కు చేరుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

### కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాలి
### పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం, జూన్ 18 నవ భూమి:** :కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఆయా శాఖల జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని, పథకాల పట్ల అవగాహన కల్పించాలని పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో దిశా (జిల్లా అభివృద్ధి సమన్వయ %డ% పర్యవేక్షణ కమిటీ) సమావేశాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జెడ్పీ సీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారుఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిపై సమీక్ష నిర్వహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష చేసి, ఇంకా ఏమైనా ప్రభావవంతంగా అమలు చేయడానికి సూచనలను తీసుకుని మెరుగైన సేవలను ప్రజలకు అందించే దిశలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో వెనుకబడి ఉన్నామని, అందులో సమస్యలను అధిగమించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు.పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా పట్టణాలలో అమలు చేస్తున్న రక్షిత మంచి నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వంటి పలు కేంద్ర పథకాల అమలు వివరాలను అధికారులు వివరించగా, డీపీఆర్ స్టేజిలో ఉన్న వివరాలు, నిధుల పెండింగ్ అంశాలు, అమలు చేస్తున్న వాటి పురోగతి వివరాలను అందించాలన్నారు. అనంతపురం నగరాన్ని స్మార్ట్ సిటీ గా మార్చుకునేలా అవకాశం ఉందని, ఇందుకోసం కొన్ని పంచాయతీలను కలుపుకోవాలని, ఇందుకు సంబంధించి సంబంధిత ప్రజాప్రతినిధులతో మాట్లాడాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుత విలువతో అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రతి కేంద్ర పథకాన్ని పరిశీలించాలని, ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్ర నిధులు ఎంతో అవసరమని, ఎన్ని పథకాలు ఉన్నా అందుకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని సూచించారు. పీఎం ఫసల్ బీమా యోజన పట్ల రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల పంటల సాగులో మార్పులు వచ్చేలా, అవగాహన కల్పించేలా కిసాన్ మేళాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కేంద్ర పథకాల కింద నిధులు ఉన్నాయని, అధికారుల శ్రద్ధ పెట్టి జిల్లాకు నిధులు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. నిరుద్యోగులకు కిసాన్ డ్రోన్స్ అందించి ఉపాధి కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద ప్రతిపాదనలు పంపించాలని, ఆర్కేవివై అమలులో కూడా ముందంజలో ఉండాలన్నారు. కస్టమర్ హైరింగ్ కేంద్రాలలో రైతులకు అందుబాటులో యంత్రాలను ఉంచాలని, అవగాహన కల్పించాలన్నారు. రైతుల భూసార పరీక్షలను విరివిగా చేపట్టాలని సూచించారు. రెయిన్ ఫెడ్ ఏరియా లో కిసాన్ కృషి వికాస్ యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరేలా వారిని గుర్తించి ప్రతిపాదనలు పంపాలని జేడీ వ్యవసాయ శాఖ వారిని కోరారు. రైతు సంక్షేమ సంఘాలను గ్రామాలలో ఏర్పాటు చేసుకుంటే ఒకరికి ఒకరు తోడుగా భరోసా, మానసిక స్థైర్యం పెంపొందుతుందని, అవి చైతన్యంగా పని చేస్తే రైతు ఆత్మహత్యలు తగ్గుతాయన్నారు. డ్రిప్ ను గత ప్రభుత్వం మర్చిపోయిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో డ్రిప్ అందిస్తున్నారని, ప్రస్తుతం రెండవ స్థానంలో ఉండగా మన అనంతపురం జిల్లా దేశంలో డ్రిప్ వినియోగంలో నంబర్ వన్ స్థానంలో రావాలని కోరుకుంటున్నట్లు తెలుపుతూ అధికారులను అభినందించారు. కేంద్రం ఆరోగ్య శాఖకు సంబంధించి పలు పథకాలను అమలు చేస్తోందని, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం, ఆయుష్మాన్ భారత్ తదితరాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి సదరు పథకాల లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద నిధుల విడుదల, ఖర్చు వివరాలు తెలపాలని సూచించారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకంగా, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి పక్కాగా ఉపాధి పనులు జరిగేలా చూడాలని, జాబ్ కార్డులు తీసుకున్న కూలీలు అందరికీ వందరోజుల పనులు కల్పించాలని, అధికారులు ప్రోటోకాల్ ను క్షేత్రస్థాయి వరకు అందరూ జాగ్రత్తగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఆర్డిటీ సేవల పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర హోం శాఖకు లేఖ రాశారని, త్వరలోనే ఆర్డిటి సేవలు పునరుద్ధరించబడతాయని, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మన రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలు దేశంలోనే గొప్పగా ఆదర్శంగా గుర్తించబడినవని, వాటికి గ్రామ, మండల స్థాయిలో సమావేశాల నిర్వహణకు భవనాలకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులు కోరగా, ప్రతిపాదనలు, స్థలం గుర్తించి సిద్ధం చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ ద్వారా పీఎం సూర్య ఘర్ కేంద్ర పథకం ద్వారా సంప్రదాయేతర విద్యుత్ కొరకు సోలార్ రూఫ్ టాప్ ఇంటిపైన ఇన్స్టాల్ చేసుకునేలా అధికారులు ప్రజలకు మరింత విరివిగా అవగాహన కల్పించాలని, ముఖ్యమంత్రి ఈ పథకం అమలుపై ఎప్పటికపుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. అలాగే బ్యాంకులు కూడా సహకరించి విరివిగా సదరు రుణాలు మంజూరు చేయాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా ఉపాధి పొందిన వారు పోస్టులలో కొనసాగేలా చూడాలన్నారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్సుకు డ్రైవర్ ను ఏర్పాటు చేయాలని, డయాలసిస్ ఉన్న ఆసుపత్రుల్లో జనరేటర్ సౌకర్యం వినియోగంలోకి తీసుకురావాలని, డయాలసిస్ అవసరమైన ప్రాంతాలను గుర్తించి డిపిఆర్ తయారు చేసి పంపాలని తెలిపారు. జిల్లాలోని నార్పల, పామిడి బస్ స్టాండ్ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఉరవకొండ నుంచి వయా గుంతకల్లు మీదుగా విజయవాడకు బస్సు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ భూసార పరీక్షలను కేటాయించిన లక్ష్యం మేరకు సాధించాలని సూచించారు. అవసరమైన రైతుల గ్రూపులకు కిసాన్ డ్రోన్ లను అందజేయాలన్నారు. ఆర్డీటి సేవలు జిల్లాలో పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు డిమాండ్ కు తగ్గట్టుగా విత్తనాలను అందించాలని, నాసిరకం విత్తనాలను అరికట్టాలన్నారు. రైతులకు విరివిగా రుణాలు అందించేలా చూడాలని, నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందించాలన్నారు. అన్నదాత సుఖీభవ కింద ఈ కేవైసీలో లోపాలు ఉంటే సరిచేసి అర్హులైన రైతులకు అందజేసేలా చూడాలన్నారు. కిసాన్ రైల్ ను మళ్ళీ ప్రారంభించాలని, ఆర్థిక సంఘం నిధుల కింద జిల్లా పరిషత్ కి ఇచ్చే 15 శాతం నిధులు కొనసాగించేలా చూడాలని కోరారు. జిల్లా పరిషత్ కి రావాల్సిన వాటర్ యూజర్ చార్జెస్ ను వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో దిశా కమిటీ మెంబర్లు గీతాంజలి, వన్నూరు స్వామి, ఆంధ్ర రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, నాబార్డు ఏజీఎం అనురాధ, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలిం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆత్మ పిడి మద్దిలేటి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి నాగమణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసయాదవ్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, రెడ్స్ ఎన్జీఓ భానుజ, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు

## సంస్థాగత ఎన్నికలపై ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం జూన్ 18 నవ భూమి:** అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకుడికి పదవులు ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత ఎన్నికలపై రాయల్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, టిడిపి కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కన్వీనర్ కుమ్మర పోతులయ్య హాజరయ్యారు. అలాగే అర్బన్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో నన్ను గెలిపించారన్నారు. ప్రతి బూత్ లో మెజారిటీ వచ్చే విధంగా కార్యకర్తలు, నాయకులు పని చేశారన్నారు. ఇది మీరు ఇచ్చిన విజయమని మిమ్మల్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ప్రతి డివిజన్ లోనూ పదవులపై పోటీ ఉంటుందని పోటీ లేని చోట ఏకగ్రీవంగా ఎన్నిక ఉంటుందన్నారు. పోటీ ఉంటే పార్టీ అధిష్టానానికి పేర్లు పంపుతామన్నారు. ఎన్నికల్లో నాకోసం పనిచేసిన చేయకపోయినా అవన్నీ పరిగణలోకి తీసుకోనని వారు తెలుగుదేశం పార్టీ నాయకుడు అయితే చాలని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషిచేసి రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. ఓవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. జగన్ టెక్కలి పర్యటన కేవలం తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకేనన్నారు. ఎవరైనా పరామర్శకు వెళితే ఇలా మంది మార్బలంతో వెళ్తారా అని ప్రశ్నించారు. జగన్ కి 11 సీట్లు మాత్రమే వచ్చాయని.. ఆయన కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే అన్నారు. కానీ ఆయన ప్రతిపక్ష నేతగా చెప్పుకుంటూ తాను కూడా ఉన్నానని నిరూపించుకునేందుకు ఇలాంటి బాల ప్రదర్శనలు చేస్తున్నారని విమర్శలు చేశారు. మరోవైపు అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ఏ నాయకుడికి అన్యాయం జరగదన్నారు. పార్టీలో చిన్న తప్పు చేసినా సరే క్రమశిక్షణ చర్యలు కూడా ఉంటాయన్నారు. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మాత్రమే పదవులు ఉంటాయని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ అసమర్ధ పాలన వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఏరోజైతే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారో ఆరోజే జగన్ పతనం ప్రారంభమైందని త్వరలోనే పార్టీ భూస్థాపితమవుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారిందని సంస్థాగత ఎన్నికల పరిశీలకులు లక్ష్మీనారాయణ, రామ్మోహన్ చౌదరి, కుమ్మరి పోతులయ్య లు అన్నారు. అందరికీ సమన్యాయం ఉంటుందన్నారు.

## కొండలరాపాల వన సంరక్షణ సమితికి చెక్కునందిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు జూన్ 18 నవభూమి** ఏలూరు అటవీ డివిజన్ ఏలూరు రేంజ్ పరిధిలోగల రామసింగవరం రిజర్వు ఫారెస్ట్ నందు గల కొండలరావు పాలెం వన సంరక్షణ సమితికి సంబంధించిన జామయిల్ ప్లాంటేషన్ 2023-24 వ సంవత్సరంలో నరకగా 1333.63 మెట్రిక్ టన్నులు ఫలసాయం వచ్చింది టన్నుకు రూ.5510 / . చొప్పున మొత్తం ప్రభుత్వానికి 73 లక్షల 48వేల 301రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది సదురు ఆదాయం నుండి కటింగ్ ఛార్జీలకు 13 లక్షల 23 వేలు మినహాయించగా 60 లక్షల 25 వేల 301 రూపాయిలు నికర ఆదాయం వచ్చియున్నది సదురు మొత్తమును రెండు భాగాలు చేయగా కొండలరావుపాలెం వన సంరక్షణ సమితికి రావాల్సిన 50% షేరింగ్ సొమ్ములు 30 లక్షల 12 వేల 651 రూపాయిలు చెక్కును కొండలరావుపాలెం రైతులకు ఏలూరు జడ్పీ అతిథిగృహంలో అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు , రత్నాలమ్మ దేవస్థానం చైర్మన్ మన్నే శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మంచిన శ్రీనివాసరావు, కొనరా పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు నరసింహారావు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

-మంత్రి ఆనం ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం
-ఆత్మకూరు- హసనాపురం రోడ్డును పరిశీలించిన ఎన్ హెచ్, రెవెన్యూ, ఆర్అండ్ బి, రవాణా శాఖ అధికారులు



ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలకు ఉపక్రమించిన అధికారులు
ఆత్మకూరు, నవభూమి, జూన్ 18 : ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఎన్ హెచ్ 67 రహదారిపై తరచూగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు అధికార యంత్రాంగం కదిలింది. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు రాసిన లేఖ పై ఆయా శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. ఎన్ హెచ్ 67 (హుబ్లీ-కృష్ణపట్నం రోడ్) లోని కీలకమైన జంక్షన్-కిలో 693 వద్ద "0" కిలో వద్ద రాష్ట్ర రహదారి 335 (ఆత్మకూర్-హసనపురం రోడ్) తో కలుస్తున్న ప్రాంతంలో తరచుగా రోడ్డు ప్రమాదంలో జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి లేఖలో పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు బుధవారం ఉదయం నేషనల్ హైవే అథారిటీ, పోలీసు, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా ఈ రహదారిని పరిశీలించారు. ఇటీవల జరిగిన ప్రమాదాల తీరుతెన్నులను విశ్లేషించారు. ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై చర్చించారు. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెపి చౌదరి మాట్లాడుతూ మంత్రి గారి సూచనల మేరకు ఈ రహదారిని పరిశీలించినట్లు చెప్పారు. మితిమీరిన వేగం, ఓవర్ లోడ్ కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని శాఖల సమన్వయంతో వాహనదారులకు అతివేగం, అధిక లోడ్ నివారించేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన సూచిక బోర్డులు,రహదారి పై పెయింటింగ్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, జిల్లా రవాణా శాఖ అధికారి చందర్, పంచాయతీరాజ్ ఈఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పల్నాడు పర్యటన వేళ.. రోజా కీలక వ్యాఖ్యలు



**అమరావతి-నవభూమి ప్రతినిధి**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై.. వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్ కే రోజా విమర్శలు గుప్పించారు. తల్లికి వందనం పథకం పేరుతో మోసం చేస్తోందంటూ ఆరోపించారు. వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించ తలపెట్టిన పల్నాడు జిల్లా పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించడం రోజా స్పందించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిని తప్పుపట్టారు. ఆంక్షలు విధించడాన్ని ఆమె తప్పు పట్టారు. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ముఖ్యమంత్రిగా పని చేసిన నాయకుడిని జిల్లా పర్యటనకు వెళ్లనివ్వకుండా అడ్డుకోవడం ఏ మాత్రం సహేతుకం కాదని రోజా అన్నారు. పోలీసులు, ప్రభుత్వం, అధికార యంత్రాంగం.. ఆంక్షలు పెట్టి అత్యంత ప్రజాదరణ కలిగిన ఓ నాయకుడిని అడ్డుకోవడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. దీనిపై తన అధికారిక ఎక్స్ అకౌంట్ లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ వేధింపులు భరించలేక వైఎస్ఆర్సీపీకి చెందిన కార్యకర్త కొర్లకుంట నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన కుటుంబాన్ని వైఎస్ జగన్ పరామర్శించడానికి వెళ్లడం తప్పా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరణించినప్పుడు చంద్రబాబు వెళ్లి ఆ కుటుంబాలను పరామర్శించలేదా?..అని గుర్తు చేశారు. పోలీసులు, అధికారులతో ఆంక్షలు పెట్టి ఓ ప్రజాదరణ కలిగిన నాయకుడిని అడ్డుకోవాలని చూడడం ఏ మాత్రం కరెక్టు కాదు చంద్రబాబు గారూ...అంటూ రోజా ట్వీట్ చేశారు. వైఎస్ జగన్ పర్యటనకు వంద మంది మాత్రమే రావాలంటూ పోలీసులు ఆంక్షలు పెట్టారని రోజా గుర్తు చేశారు. మూడు వాహనాలను మాత్రమే అనుమతి ఇస్తామని ఎస్పీ ఓ ప్రకటనలో తెలిపారని చెప్పారు.

## బాధిత రైతుకు వరిగడ్డి అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు జూన్ 18 నవ భూమి:**దెందులూరు గ్రామానికి చెందిన ఆకుల మణికంఠకు దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు రెండు ట్రాక్టర్ల వరిగడ్డిని అందజేశారు. ఇటీవల దెందులూరు విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి స్థానిక నాయకులు అదే గ్రామానికి చెందిన ఆకుల మణికంఠకు చెందిన సుమారు 15 ఎకరాలు గడ్డివాము అగ్ని ప్రమాదంలో కాలిపోయినట్లు తెలిపారు. కాలిపోయిన గడ్డివామును పరిశీలించిన చింతమనేని ప్రభాకర్ గారు అక్కడ నుంచి పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడి మణికంఠకు రాయితీపై పశుగ్రాసాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా ఆయన రెండు ట్రాక్టర్లు గడ్డిని ఉచితంగా ఇస్తానని తెలిపారు. చెప్పిన విధంగా బుధవారం ఆకుల మణికంఠకు రెండు ట్రాక్టర్ల గడ్డిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతామనేని.

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలిసిన కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు తుప్పటి ఈశ్వరయ్య

### కనకదాసు కళ్యాణ మండపం కు ఎంపీ లాండ్స్ కింద 20 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎం పి అంబికా





**అనంత పురం. జూన్ 18 నవ భూమి :** అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస కళ్యాణ మండపం అభివృద్ధి కోసం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎంపీ లాండ్స్ కింద 20 లక్షల నిధులను మంజూరు చేశారు. బుధవారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షు లు తు ప్పటి ఈశ్వరయ్య అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకె అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వల రామకృష్ణ, జిల్లా కురుబ సంఘం యూత్ అధ్యక్షులు నీళ్లపాల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తు ప్పటి ఈశ్వరయ్య మాట్లాడుతూ కనకదాస కళ్యాణ మండపం నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ కింద 20 లక్షలు రూపాయలు మంజూరు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఈవీఎం గోదామును తనిఖీకి చేసిన కలెక్టర్





**బాపట్ల - నవభూమి :** ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఈవీఎం గోదాము భద్రతను పరిశీలించారు. గోదాములో నియోజకవర్గాల వారీగా ఈవీఎం, వివిపాట్స్ యంత్రాలను భద్రపరిచిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. పోలీసుల భద్రత, సందర్శన దస్త్రాన్ని పరిశీలించారు. పోలీసుల నిరంతర నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బి.ఎస్.పి నాయకులు జి రాజారావు, సిపిఎం నాయకులు కె శరత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలకు ఉప్పునీరు ఆపండి

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు రైతులు వినతి



**ఉప్పలగుప్తం (నవభూమి)** మేజర్ న్యూస్అమలాపురం నియోజకవర్గం మమ్మిడివరంనియోజకవర్గం రైతులు చిక్కం భీముడు ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసిన రైతులు ఉప్పు నీరువల్ల కలిగే నష్టాలను వివరించిన రైతులు మేజర్ డ్రెయిన్ ద్వారా సముద్రపు ఉప్పు నీరు ప్రవహిస్తూ పంట కాలువలను ప్రవహించి తద్వారా పిల్ల కాలువలోకి ప్రవ ఈస్తూ ఉన్నది ఉప్పు నీరు చేరిన మా పంట భూములు ఒక పంట మాత్రమే పరిమితం చేసినాము ప్రభుత్వం వారు సరైన శాశ్వతం పరిష్కరించకపోతే మేము రెండో పంట కూడా పండించే పరిస్థితి లేదు మా రైతులకు మేలు జరిగే విధంగా శాశ్వత పరిష్కారంగా రెండు మేజర్ డ్రైయిన్ కలిపే ప్రాంతంలో ఆటోమేటిక్ రెగ్యులేటర్ సిస్టం పవర్ లిఫ్టును ఏర్పాటు చేసి డ్రైన్లు పూడిక తీసి మరమ్మత్తులు చేసి గట్లు బలపరిచి ఇసుగ మేటలను తొలగించి మా రైతుల అందరం ముంపు బారిన పడకుండా మరిముఖ్యంగా ఉప్పునీటి బారిన పడకుండా శాశ్వత పరిష్కారం చూపి మా రైతులు రెండు పంటలు పట్టించుకునేందుకు దోహదపడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి రైతులు విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సంయుక్త కార్యదర్శి చిక్కం బీముడు మోటూరిరవి నల్ల బాపండి చిక్కం పెద్దబ్బులు గారు నల్లసత్యనారాయణ గారు బండారువెంకటేశ్వరరావు రవణ%శీ% మధు అడబాల సత్యనారాయణ గారు మంచం బాలకృష్ణ ఆకేటి వెంకన్న గొల్ల కోటి వెంకటేష్ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ , కోడి శివ బిక్కిన ఏసు సలాది తాతారావు తాళ్ల రవి టిడిపి సీనియర్ నాయకులు పెయ్యలదుర్గారావు దున్నాల దుర్గ మారిశెట్టి రమేష్ నాగులపల్లి పరశు రాం అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# యోగాతో మనిషికి మానసిక ఒత్తిడి దూరం

### -ఆరోగ్యంద్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

### - యోగాంద్రలో కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, దగ్గుబాటి వెంకట ప్రసాద్





**అనంతపురం జూన్18 నవ భూమి :**యోగాతోనే మనిషికి ఒత్తిడి తొలగి మానసిక ప్రశాంతత లభిస్తుందని పుట్టపర్తి ,అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, దగ్గుబాటి వెంకట ప్రసాద్ లు పేర్కొన్నారు. అనంతపురం ఆలమూరు రోడ్డు సమీపంలోని పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారితో పాటు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,దగ్గుబాటి ప్రసాద్ లు మాట్లాడారు. యోగాతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. ఈనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇది ప్రపంచ రికార్డుగా చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు మందికిపైగా ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ఏపీ చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. యోగాంధ్రతో మనిషి ఆరోగ్యాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ సుబ్బారావు మన్మధేశ్వర్ రెడ్డి రమేష్ బాబు సంతోష్ కుమార్ ,శ్రీధర్ ,ప్రకాష్ , చంద్రశేఖర్ రెడ్డి , రఘు తో పాటు ఉద్యోగులు విద్యార్థులు అనంతపురం నగర స్థానిక ప్రజా ప్రతినిధులు , యోగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చిన ప్రజానాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ





**కోసిగి.జూన్18 (నవభూమి)** ప్రపంచం మెచ్చిన ప్రజానాయకుడు మన ప్రధాన మంత్రి వర్యులు దామోదరదాసు నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ మంత్రాలయం నియోజకవర్గం కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడులు అన్నారు. బుదవారం కోసిగిలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గౌళ్ల వీరారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో మన దేశ ప్రధాన మంత్రి వర్యులు దామోదరదాసు నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గా బాధ్యలు చేపట్టి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా సుపరిపాలన దివాన్ కార్యక్రమం జరపడం జరిగింది. అయితే నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు తల్లికి వందనం కింద బిజెపి కార్యకర్త ఇంటి దగ్గర మొక్కలు నాటి నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రతి ప్రతి కార్యకర్త ఇంటి దగ్గర మొక్కలు నాటుకొని పర్యావరణాన్ని కాపాడాలని వారు పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి 11 సంవత్సరాల పాలనలో అట్టడుగు వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి,అందించి,దేశ ప్రయోజనాలే ముఖ్యమని పాలన చేసినా మచ్చలేని పాలకుడు మన నరేంద్రమోడీ అని వారు అన్నారు.రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ లుగా పోటీ చేసేందుకు సిద్ధంగాఉండాలని,ప్రతి కార్యకర్త ను ప్రజా ప్రతినిధిగా తయారు చేసే విదంగా జాతీయ పార్టీ ,రాష్ట్ర పార్టీ సిద్ధంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి నాయుడు, అసెంబ్లీ కో.కన్వీనర్ చిన్న ఈరన్న, మండల అధ్యక్షుడు వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బుల్లి లక్ష్మణ్,, సీనియర్ నాయకులు వంద గల్లు తిక్కయ్య ,బండేష్, తదితర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# తల్లికి వందనం నిధులపై వైసీపీ దుష్ప్రచారం

- తల్లికి వందనం అమ్ములు పై వైసీపీకి నిద్ర పట్టదు
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం
- కూటమి ప్రభుత్వం 67లక్షల బిడ్డలకు ఇచ్చింది
- 2029 ఎన్నికల్లో జగన్ కు జీరో సీట్లు
- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు,జూన్ 18 (నవభూమి న్యూస్):** తల్లికి వందనం నిధులపై వైఎస్ఆర్సిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి,తిప్పికొట్టారు.ఉనికి కోసం ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్ కు 2029 ఎన్నికల్లో జగన్ కు ఒక్క సీటు కూడా రాదని, తల్లికి వందనం అమలుతో వైసిపి నేతులకు నిద్ర పట్టడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలభిషకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అమ్మ ఒడి కేవలం ఒక బిడ్డకు ఇస్తే, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్న అంతమంది బిడ్డలకు రాష్ట్రంలో దాదాపు 67 లక్షల మంది తల్లుల ఖాతాలో రూ.13 వేల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నేతులకు నిద్ర పట్టడం లేదన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో ముందుకు పోతుంటే, వైసిపి కేవలం తప్పుడు ప్రచారం చేసుకుని ఉనికి కాపాడుకుంటుందన్నారు. గతంలో వైసిపి అమ్మ ఒడి రూ 13 వేలు వేసిన సమయంలో 2 వేలు ఎవరి జేబులో పోయాయని ప్రశ్నించారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 15వేలలో 2 వేల రూపాయలు కేటాయిస్తే దాన్ని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసీపీ చెడు ప్రచారం చేస్తున్న దాన్ని కూటమి నాయకులు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న నాలుగు లారీలు, రెండు జెసిబిలు సీజ్: ఇన్స్పెక్టర్ టి సుజాత



**అమలాపురం. జూన్18.( నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా బెల్లంపూడి గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్న నాలుగు లారీలు రెండు జెసిబి మిషన్లను భూగర్భ వనరుల శాఖ రెవిన్యూ శాఖ సంయుక్తంగా చేపట్టిన సాధారణ తనిఖీల్లో గుర్తించి. అక్కడికక్కడే సీజ్ చేసినట్లు. బుధవారం తెలిపారు . ఇసుక మట్టి అక్రమ తవ్వకాల పాల్పడిన వారిపై చట్ట పరంగా చర్యలు గైకొనడం జరుగుతుందని పక్కాగా అనుమతులు పొందాలని లేని పక్షంలో శాఖా పరంగా తీసుకునే . చర్యలకు వారే బాధ్యులవుతారని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి శ్రీ పల్లవి సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా తో మనిషికి మానసిక ఒత్తిడి దూరం

### ఆరోగ్యంద్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

### యోగాంద్రలో కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్,





**అనంత పురం అనంతపురం :**18 నవ భూమి :యోగాతోనే మనిషికి ఒత్తిడి తొలగి మానసిక ప్రశాంతత లభిస్తుందని అనంతపురం, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేలు దగ్గపాటి ప్రసాద్, పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. అనంతపురం ఆలమూరు రోడ్డు సమీపంలోని పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి గారితో పాటు ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి,దగ్గపాటి ప్రసాద్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. ఈనెల 21న ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇది ప్రపంచ రికార్డుగా చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు మందికిపైగా ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ఏపీ చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. యోగాంధ్రతో మనిషి ఆరోగ్యాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ సుబ్బారావు మన్మధేశ్వర్ రెడ్డి రమేష్ బాబు సంతోష్ కుమార్ ,శ్రీధర్ ,ప్రకాష్ , చంద్రశేఖర్ రెడ్డి , రఘు తో పాటు ఉద్యోగులు విద్యార్థులు అనంతపురం నగర స్థానిక ప్రజా ప్రతినిధులు ,యోగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 'కబుర్ల దేవత'కు కేంద్ర బాల పురస్కారం

**హైదరాబాద్ సిటీ, నెల్లూరు అనంతపురం :**18 కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య, యువ పురస్కారాలను ప్రకటించింది. గంగిశెట్టి శివకుమార్ రచించిన 'కబుర్ల దేవత' పుస్తకానికి బాల సాహిత్య పురస్కారం వచ్చింది. ప్రసాద్ సూరి రచించిన మైరావణ నవల సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైంది. అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఎగ్జిక్యూటివ్ బోర్డు పలు భాషల్లో వెలువడిన ఉత్తమ రచనలను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేసింది. ఈ ఏడాది డోగ్రీ భాషకు సంబంధించి యువ పురస్కారం ప్రకటించలేదు. పురస్కారాలను త్వరలో ఢిల్లీలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు అందిస్తామని అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రసాద్ సూరిది విశాఖపట్నం కాగా, గంగిశెట్టి శివకుమార్‌ది నెల్లూరు. తెలుగు భాషకు సంబంధించి బాల సాహిత్య పురస్కారాలకు జ్యూరీ సభ్యులుగా కన్నెగంటి అనసూయ, ఎం. భూపాల్ రెడ్డి, కిలపర్తి దాలినాయుడు ఉన్నారు. యువ పురస్కారాలకు జ్యూరీ సభ్యులుగా జీఎస్ చలం, కుప్పిలి పద్మ, పెద్దింటి అశోక్ కుమార్ వ్యవహరించారు.సురాడ ప్రసాద్ (కలం పేరు ప్రసాద్ సూరి) 2000లో విశాఖ జిల్లా రాంబిల్లి మండలం వాడరాంబిల్లి గ్రామంలో జన్మించారు. రాంబిల్లిలోనే పదో తరగతి వరకు చదివారు. యలమంచిలి ప్రభుత్వకాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంకులోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో బీఎఫ్ఏ, పెయింటింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ప్రస్తుతం గుజరాత్‌లోని బరోడా నగరంలో మహారాజా సాయాజిరావు యూనివర్సిటీలో ఎంఏ ఆర్కియాలజీ రెండో సంవత్సరం చదువుతున్నారు. 18వ ఏట నుంచే సాహిత్యం, చిత్రకళ, చరిత్ర, సినిమా రంగంపై ఆయనకు ఆసక్తి ఎక్కువ. 'మైరావణ' ఆయన మూడోనవల. 'మై నేమ్ ఈజ్ చిరంజీవి', 'బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్' అనేది మిగతా నవలలు. చేపల వేట జీవనాధారంగా ఉన్న వాడ బలిజల వలస జీవిత కథలకు జానపద వీరగాథను జోడించి రాసిన నవలే మైరావణ. ఛాయా పబ్లికేషన్స్ ప్రచురించిన ఈ పుస్తకం వాడ బలిజల జీవితాలను తొలిసారిగా సాహిత్యంలో నమోదు చేసింది.

# జగన్ కాన్వాయ్‌లో వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**అమరావతి-నవభూమి** ప్రతినిధిఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు పల్నాడు జిల్లాలో పర్యటన చేస్తుండగా తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఓ వృద్ధుడిని ఢీకొట్టిన ఘటన కలకలం రేపుతోంది. గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్‌పురం హైవేపై ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పట్టించుకోకుండా వెళ్లిన జగన్.. జగన్ పర్యటనలో భాగంగా వైసీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహిస్తుండగా.. నేతల వాహనాల్లో ఒకటి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన బాధితుడిని వైసీపీ కార్యకర్తలు రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయినట్లు ఆరోపిస్తున్నారు. అనంతరం స్పందించిన స్థానికులు ఆయన్ని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర రక్తస్రావం కారణంగా చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారుమరోవైపు జగన్ ఈరోజు సత్తెనపల్లిలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఓ వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లారు. అదే సందర్భంలో అతని విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదం జరిగి వ్యక్తి మృతి చెందడం ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. ఈ ప్రమాద ఘటనపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ శవ రాజకీయాలు చేస్తున్నాడని టీడీపీ విమర్శలు గుప్పిస్తోంది. పరామర్శల పేరుతో సామాన్యుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఎక్స్ వేదికగా మండిపడింది. ఒక మనిషి తీవ్రగాయాలపాలైతే జగన్ కనీసం పట్టించుకోకుండా వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## వాణిజ్య పన్నుల వసూవులకు సహకరించాలి: కలెక్టర్ మహేష్ కుమాా్ర



.అమలాపురం జూన్ 18.( నవభూమి ప్రతినిధి )జిల్లాలోని వివిధ శాఖలు వాణిజ్య పన్నులు వసూలుకు సహకరించా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థాని కలెక్టరేట్ నందు వాణిజ్య పన్నులు జీఎస్టీ వసూలు పై వివిధ శాఖల అధికారుల సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు ట్రేడ్ లైసెన్సులు జారీ లోనూ ఇంజనీరింగ్ విభాగాలు తమ తమ కార్యకలాపాలు నిర్వహ ణలో మెటీరియల్ కాంపోనెంట్ పై పన్ను వసూలుకు తమ వద్ద నున్న ఏజెన్సీలు వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో పొందుపరిచి వాణిజ్య పన్నుల శాఖకు సమర్పించాలని ఆదేశిం చారు. కొన్ని ఏజెన్సీలకు పన్నుల చెల్లింపులో దీర్ఘ కాలం పాటు జాప్యాలు జరిగి ఆన్లైన్లో పన్నులు తీసుకోవడం జరిగిన ప్పటికీ ఆ యొక్క సొమ్ములు వాణిజ్య పనులు శాఖకు జమ అవ్వడం లేదని కావున మున్సిపల్ ఇతర శాఖలో అధికారులు తమ వద్ద నున్న ఏజెన్సీలు ట్రేడ్ లైసెన్సులు వివరాలు తప్పనిసరిగా వాణిజ్య పనుల శాఖకు అందిం చిన యెడల వారు వాటిని రీకన్సలేషన్ చేసుకుని సక్రమంగా పన్నులు వసూలుకు చర్యలు చేపడతామని తెలియజేశారన్నారు ఆ విధంగా ప్రతి ఒక్కరు తమవద్దనున్న డేటాను తప్పనిసరిగా అందించా లన్నారు. కార్మిక శాఖ రిజిస్ట్రేషన్ వివరాలు నీటి వినియోగాల సంఘాలు రిజిస్ట్రేషన్ వివరాలు నరేగా మెటీరియల్ సిమెంటు జీఎస్టి కొరకు వివరాలు సమర్పించాల న్నారు పాఠశాలలు కళాశాల లు వృత్తి పన్ను ప్రైవేట్ ఉద్యోగులు వృత్తి పన్ను చెల్లింపు అంశాలకు సంబంధించి రవాణా శాఖ వాహనాలు రిజిస్ట్రేషన్ సంబంధించి మత్స్యశాఖ నూతన పరిశ్రమలు స్థాపన పైన ఎల్ డి ఎం పన్ను చెల్లిం పుదారుల బ్యాంకు ఖాతాలు తప్పనిసరిగా అందించాలని సూచించా రు పన్ను చెల్లింపుదారు లు,విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం చేయాల్సిన ఆవశ్యకత గూర్చి స్పష్టం చేశారు తద్వారా జీఎస్టీ సమ్మతి పర్యవేక్షణను మెరుగు పరచాలన్నారు.పన్ను నిర్వహణ బకాయిలు సేకరణకు సహకరించా లన్నారు.జీఎస్టీ మరియు వృత్తి పన్ను చట్టాల కింద నమోదుకాని వ్యాపార సంస్థలలను గుర్తించాల న్నారు.జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్న కాంట్రా క్టర్లను పరిశీలించిపన్ను చెల్లింపుదారుల నమోదు కోసం సహకరించాల న్నారు.రికవరీ కోసం ఆస్తులను గుర్తించడానికి రెవెన్యూ శాఖ,బ్యాంకులు డిఫాల్టర్ల ఖాతాలను నిలుపుదల చేసేందుకుస్టాంపులు %డ% రిజిస్ట్రేషన్ మరియు మున్సిపల్ శాఖ నుండి ట్రేడ్ లైసెన్స్ ల మద్దతు అవసరమ న్నారు.గ్రానైట్, ఇసుక వంటి మైనింగ్ సుంకాలు జీఎస్టీ ఎగవేతఆదాయ నష్టాన్ని నివారించాల న్నారు ఈ కార్యక్రమంలో ఆదాయపను శాఖ జాయింట్ కమిషనర్ జై నీరజ. డిప్యూటీ కమిషనర్ జి నిర్మల జ్యోతి అసిస్టెంట్ కమిషనర్లు ఎన్ సుబ్బారావు. టీ ధర్మారావు. మహేష్ గిరిశాస్త్రి. జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యం లో సీసీ రోడ్డు నిర్మాణం



మాడుగుల జూన్ 19 నవ భూమి మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోదమాంబ కాలనీలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.కూటమి నాయకుల ఆధ్వర్యం లో జనసేన నాయకుడు రొబ్బా మహేష్ సమక్షం లో సీసీ రోడ్డు నిర్మించారు. బుధవారం ఎన్ ఆర్ ఈ జి ఎస్ 2 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు బిల్ ఇన్స్పెక్టర్ రాధకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం లో ప్రతి చోటా సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.గ్రామం లో ప్రతి చోటా సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చెప్పినట్లు మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో సీఐ రాంబాబు



**బాపట్ల - నవభూమి :** బుధవారం ఆకస్మిక వెహికల్ చెకింగ్ బాపట్ల పట్టణంలోని లోని చీల్ రోడ్ నందు బాపట్ల టౌన్ సిఐ ఆధ్వర్యంలో చెక్ చేయడం జరిగింది... మాదకద్రవ్యాలకు సంబంధించి గాని, ఇతర విషయాలు సంబంధించి గాని ఈ వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది. ఈ వెహికల్ చెకింగ్ నందు బాపట్ల టౌన్ సీఐ రాంబాబు , సిబ్బంది పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లలో పారదర్శక సేవలు

**మచిలీపట్నం:** కృష్ణాజిల్లా కేంద్ర సహకారబ్యాంకు (కేడీసీసీబీ) పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో(పీఏసీఎసలు) రైతులకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించాలని సిబ్బందిని కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం ఆదేశించారు. పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణలో భాగంగా సిబ్బందికి శిక్షణ తరగతులను కేడీసీసీబీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని 213 పీఏసీఎసలలో కంప్యూటరీకరణ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఇకనుంచి డిజిటల్ పద్ధతిలోనే పాలనా వ్యవహారాలు పీఏసీఎసలలో నడపాల్సి ఉందన్నారు. ప్రస్తుతం మీసేవా కేంద్రాల ద్వారా భూములకు సంబంధించిన వన్‌బీ, అండగల్‌పత్రాలు ఇస్తున్నారని, ఇకనుంచి పీఏసీఎసల ద్వారా అందించేలా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో వ్యవహరిస్తున్నారని, సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు.

## 50 శాతం రాయితీ తో వ్యక్తిగత వ్యవసాయ పరికరాల పంపిణీ




బాపట్ల - నవభూమి : చిన్న సన్న కారు రైతుల వ్యక్తిగత వ్యవసాయ పరికరాల సరఫరాలో రాయితీ మొత్తమును జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి రైతులకు అందజేశారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫామ్ మేకనైజేషన్ , అగ్రికల్చర్ మేకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. కర్షక పోర్టల్ ఆధారంగా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ వివరాలను వినియోగించి పారదర్శకంగా ఎంపిక చేసి యంత్రాలను అందజేయడమైనదని అన్నారు. 577 మందికి ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు, 42 మందికి రోటమేటర్లు, 51 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, 374 మందికి పవర్ స్ప్రేయర్లు, 5 గురికి ట్రాక్టర్ స్ప్రేయర్లు, 3 పవర్ వీడర్లు, 4 గురికి బ్రష్ కట్టర్, 5 గురికి పవర్ టిల్లర్లను గత 4 మాసముల నుండి రైతు కేంద్రాల వద్ద అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం ఒక వెయ్యి 61 మంది రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడమైనదని అన్నారు. ఈ యంత్రాలను ఆగ్రో ద్వారా సరఫరా చేయడమైనదని తెలిపారు. ఒక వెయ్యి 61 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 50 శాతం రాయితీ మొత్తం 2 కోట్ల10లక్షల2వేల358 రూపాయలను రైతులకు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది చిన్న సన్నకారు రైతులకు తైవాన్ స్ప్రేయర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి, బాపట్ల వ్యవసాయ అధికారి శారద, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలి

## కలెక్టర్ కు సీఎం చంద్రబాబు ఆదేశం






బాపట్ల - నవభూమి : బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయము నుండి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశమునకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు పండించిన ప్రతి రైతు దగ్గర నుండి చివరి ఆకు వరకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ కు ఆదేశించారు. పొగాకు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. రైతుల దగ్గర నుండి పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా మరియు ప్రైవేటు కంపెనీల ద్వారా కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 15 మిలియన్ల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు కొనుగోలుపై సీఎం యాప్ లో రైతుల పేర్లను వ్యవసాయ శాఖ సిబ్బందిచే నమోదు చేయించాలన్నారు. యాప్ లో నమోదు అయిన రైతు ఎప్పుడు పొగాకు కొనుగోలు కేంద్రానికి వెళ్లాలి, ఎంత మొత్తం పొగాకును కేంద్రానికి తీసుకురావాలి, తదితర విషయాలపై తక్షణమే ఆ రైతుకు సమాచారం వస్తుందని అన్నారు. ఈ క్రాప్ లో నమోదైన రైతుల వివరాల ప్రకారం వారికి సమాచారం తెలియజేసి సీఎం వ్యాప్ లో రైతు వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. యాప్ లో పేరు నమోదు చేసుకున్న మొదటి రైతు దగ్గర నుండి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు పండించిన బ్లాక్ బర్లి పొగాకు నాణ్యతను బట్టి హెచ్.డి.ఆర్, హెచ్.డి.ఎం పొగాకు రకానికి కేజీ వక్కింటికి 120 రూపాయలు, హెచ్.డి.ఎక్స్ రకానికి కేజీ వక్కింటికి 60 రూపాయలు చొప్పున ధర నిర్ణయించడమైనదని అన్నారు. పొగాకు కొనుగోలు చేసి ఏరోజుకారోజు వివరాలను తెలియజేయాలని ప్రకాశం,బాపట్ల,గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి బాపట్ల, పర్చూరు శాసనసభ్యులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని, పర్చూరులో రెండు, చీరాలలో ఒక పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మొదటి దశలో 14వేల 8 వందల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం అయినదని, పొగాకును ఈనెల 19వ తేదీ నుండి కొనుగోలుకు చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ , తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యం సేవే ఆర్‌డిటి మార్గం

## మాజీ ఎంపీ తలారి రంగయ్య





**అనంత పురం జూన్ 17 నవ భూమి బ్యూరో**

సేవే లక్ష్యం సేవే ఆర్డిటి మార్గమని, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం ఆర్డిటి సంస్థ పని చేస్తోందని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు పీ ఏ సి సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆర్ డి టి పరిరక్షణ కోసం గత 15 రోజుల నుంచి కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నారు. సేవ్ ఆర్డిటి లో భాగంగా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం మంగళవారం డాక్టర్ తలారి రంగయ్య తో పాటు మాదినేని ఉమామహేశ్వర నాయుడు , 9వ వార్డు కౌన్సిలర్ ఒంటెద్దు శ్రీకాంత్ రెడ్డి లాయర్ హనుమంతరెడ్డి వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు. 15వ రోజున కళ్యాణ్ దుర్గం రూరల్ మండలం బోరంపల్లి, చాపరి, హులికల్లు విట్టంపల్లి గ్రామాల మీదు గా గుభన పల్లి వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లా కరువు జిల్లా అని జిల్లాలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 1969 సంవత్సరంలో జిల్లా కేంద్రంలో ఆర్డిటి సంస్థ ను ఏర్పాటుచేసి గ్రామాలలో పేద కూలీలకు ఉపాధి పనులు కల్పించడంతోపాటు విద్య వైద్య రంగానికి పెద్దపీట వేశారన్నారు. జిల్లాలో ఎనిమిది లక్షల కుటుంబాలకు ఆర్ డి టి సంస్థ లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించి సేంద్రియ పద్ధతులను వాడడానికి రైతులకు తగిన శిక్షణలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వారికి వివిధ రంగాలపై శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది అన్నారు. అనంతపురం జిల్లాను క్రికెట్ హబ్ గా మార్చడానికి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, మంచో ఫెర్రర్లు 30 ఎకరాలలో ఆర్డిటి స్టేడియాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఒకవైపు విద్యను ప్రోత్సహించడంతోపాటు క్రికెట్, ఇతర ఆ టల పోటీలకు పెద్ద ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. టెన్త్ లో హైయెస్ట్ మార్కులు వచ్చిన వారికి ఇంటర్మీడియట్ చదువును ఉచితంగా అందిస్తున్నారు. ముఖ్యంగా చెవిటి ,మూగ పిల్లలకు వికలాంగులకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. జిల్లాలో ఒక లక్ష మందికి ఉచితంగా గృహాలు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వాలతో సమాంతరంగా ఆర్డిటి సంస్థ పనిచేస్తుందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని దీంతో ఆర్డిటి సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలంటే ని ధులు రాకపోవడం వల్ల ఆటంకం కలుగుతుందన్నారు. అలాగే అనంతపురం ఉమ్మడి జిల్లాలో 63 మండలాల్లో ప్రతి గ్రామంలోనూ పాఠశాలలు నిర్మించి గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసేంతవరకు పోరాటం ఆగదని మాజీ ఎంపీ తలారి రంగయ్య హెచ్చరించారు. గత ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని కాబట్టి రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆర్డిటి సంస్థ చేస్తున్న పనుల గురించి వారి అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాతో చర్చించి యధావిధిగా ఆర్డిటి సంస్థకు నిధులు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం తో ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం ఆర్డిటి లబ్ధిదారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు, కుల సంఘాల నేతలు, విద్యార్థులు పాదయాత్రలో పాల్గొన్నారు.

# 29న కనకదుర్గమ్మకు బంగారు బోనాలు



**ఇంద్రకీలాద్రి:** సప్తమాతృకలకు సప్త బంగారు బోనం సమర్పణ పేరుతో ఈనెల 29వ తేదీన భాగ్యనగర్ మహంకాళీ బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు బోనం, పట్టువస్త్రాలను సమర్పించనుంది. ఈమేరకు బుధవారం దుర్గామల్లేశ్వర దేవస్థానం ఈవో శీనానాయక్‌కు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, ఎంపీ గౌడ్ తదితర ప్రతినిధులు లేఖ ఇచ్చారు. బంగారు బోనాల సమర్పణకు హైదరాబా ద్ నుంచి సాంస్కృతిక బృందాలతో సహా 500 మంది భక్తులు ఈనెల 28న విజయవాడకు చేరుకుంటారని ఆయన తెలిపారు. 29వ తేదీన ఉదయం బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి నుంచి బంగారు బోనాల ఊరేగింపు సాగుతుందని వివరించారు. వసతి, కనకదుర్గమ్మ దర్శనం, బోనం సమర్పణ, ప్రసాదాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. బోనాల కమిటీ కోరిన అన్ని ఏర్పాట్లను లోటుపాట్లు లేకుండా చేయాలని అధికారులకు ఈవో సూచించారు.

## నేటి నుంచి జిల్లాలో పొగాకు కొనుగోలులు

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



**బాపట్ల - నవభూమి :** బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులు గురువారం నుంచి జిల్లాలో పునఃప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై వ్యవసాయశాఖ, మార్క్ ఫెడ్ అధికారులతో కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరిగింది. పొగాకు ధరలు తగ్గి భయంతో ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ చెప్పారు. వారి ఇబ్బందులను తొలగించేలా ప్రతి ఆకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అధికారులు పనిచేయాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పుడు వరకు ఈ క్రాప్, ఏపీ ఏఎంఎస్ లో నమోదైన రైతుల వివరాలను సీఎం యాప్ కు అనుసంధానించాలన్నారు. ప్రతి పొగాకు రైతు వివరాలను యాప్ లో నమోదు చేయాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా 25 మిలియన్ కేజీలను పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్ళించాలన్నారు. అవగాహనతో వేరొక పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం యాప్ లో నమోదు చేసిన రైతుల నుంచి మాత్రమే పొగాకును కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రైతుల పేర్లు, పంట, భూమి, ప్రాంతం, సర్వేనెంబర్ లను అనుసంధానించాలన్నారు. ప్రస్తుతం పర్చూరులో రెండు కొనుగోలు కేంద్రాలు, చీరాలలో ఒక కొనుగోలు కేంద్రం ద్వారా మార్క్ ఫెడ్ కొనుగోలులు చేపడుతుందన్నారు. హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం రకాలను ఒకే క్యాటగిరీ కిందకు తీసుకుని క్వింటా ధర రూ.12 వేలుగా ధర నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్ డి ఎక్స్ రకం పొగాకు క్వింటా ధర రూ.6,000లుగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పొగాకు రైతుల పంటల వివరాలు నిక్కచ్చిగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 67,132 ఎకరాలలో బ్లాక్ బర్లీ పొగాకు పంట సాగు చేయగా, ఈక్రాప్ లో కేవలం 50,513 ఎకరాలనే నమోదు చేయడమేమిటిని వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు. కేవలం 28,019 రైతుల వివరాలను మాత్రమే ఈ క్రాప్ లో నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని మందలించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తప్పులు తడికలుగా రైతుల వివరాలు నమోదు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారంలోగా పొగాకు రైతుల వివరాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు.

బ్లాక్ బర్లీ సాగుతో తీవ్రంగా నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. రైతు ప్రభుత్వం కావడంతో పొగాకును రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా కొనుగోలు చేస్తుందన్నారు. పొగాకు కొనుగోలుకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 మిలియన్ కేజీలను కొనుగోలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ఆలోచనలు కనుగుణంగా పనిచేయాలన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదామలలో భద్రపరుస్తున్నట్లు చెప్పారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో సహకరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ అధికారి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, వ్యవసాయ, మార్కె ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణే ప్రధాన లక్ష్యం





**బాపట్ల - నవభూమి :** మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ లో , రైళ్లలో ప్రజల బ్యాగులను రైల్వే,సివిల్ పోలీసులు, ఈగల్ టీం సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బిలాస్పూర్ తిరుపతి రైలును ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎటువంటి మాదకద్రవ్యా లాంటివి కనిపించకపోవడంతో ప్రజల వద్ద ఉన్న బ్యాగులు సూటి కేసులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, ఆర్పిఎఫ్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ మనోజ్ కుమార్,జిఆర్పి ఎస్ఐ సరస్వతి, పోలీస్ సిబ్బంది , స్నైపర్ డాగ్ , డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఉన్నారు.